neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 25 సోమవారం మే 2026 సంపుటి : 15 సంచిక :362 పేజీలు 12 వెల : 5/-

## 34 నుంచి 38కి పెంచేందుకు
# రాష్ట్రపతి ఆమోదం



## తమిళనాడులో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం
# అమలుకు రంగం సిద్ధం

తమిళనాడులో ఈ నెల నుంచే 200 యూనిట్ల ఉచిత విద్యుత్..

- కోటి కుటుంబాలకు సున్నా బిల్లు!
- వచ్చే బిల్లింగ్ సైకిల్ నుంచే ఈ పథకాన్ని వర్తింపజేయనున్న ప్రభుత్వం
- కొత్త స్కీమ్‌తో సుమారు 1.2 కోట్ల కుటుంబాలకు సున్నా బిల్లు
- 500 యూనిట్ల లోపు వాడే వారందరికీ 200 యూనిట్లు ఉచితం

**తెలంగాణ మే 24, నీలగిరివార్త**



తమిళనాడులో గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పథకాన్ని విస్తరిస్తూ తీసుకున్న నిర్ణయం వచ్చే బిల్లింగ్ సైకిల్ నుంచి అమల్లోకి రానుంది. ఈ కొత్త విధానంతో రాష్ట్రంలోని కోటికి పైగా కుటుంబాలకు విద్యుత్ బిల్లు సున్నాకు చేరనుంది. ముఖ్యమంత్రిగా సి.జోసెఫ్ విజయ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తీసుకున్న మిగతా 2 లో

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన
# తెలంగాణ ప్రభుత్వం

- జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం
- రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల
- పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**తెలంగాణ మే 24, నీలగిరివార్త**



తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. మిగతా 2 లో

## ప్రజలకు గుడ్‌న్యూస్ చెప్పిన
# మంత్రి పొంగులేటి

జూన్ 1 నుంచి ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభం

**హైదరాబాద్. నీలగిరివార్త మే 24**



జూన్ 1న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కేబినెట్ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒక్కో నియోజకవర్గానికి సుమారు 2 వేల ఇళ్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. అలాగే స్థలాలు ఉన్న వారికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 14,800 పూరి గుడిసెలను రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.




## రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు
# కేబినెట్ ఆమోదం..

2.5 లక్షల ఇళ్ల మంజూరుకు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, మే 24 నీలగిరివార్త**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లతో పాటు పలు కీలక అంశాలకు ఆమోదముద్ర పడింది.రాష్ట్రంలో రెండో విడత కింద 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను కేటాయించాలని నిర్ణయించింది. మిగతా 2 లో


## ఉచిత విద్యుత్ రద్దుకే వ్యవసాయ
# మోటార్లకు మీటర్లు..



- కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ఫైర్
- వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం కుట్రేనన్న కేటీఆర్
- ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేయడానికే ఈ నిర్ణయమని ఆరోపణ
- మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రీపెయిడ్ మీటర్లు పెడతారని వ్యాఖ్య
- గతంలో కేసీఆర్ ఒప్పుకోని పనిని కాంగ్రెస్ చేస్తోందని విమర్శ

**తెలంగాణ మే 24, నీలగిరివార్త**

తెలంగాణలో రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేయాలనే ఏకైక ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రీపెయిడ్ మీటర్ల పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు కుట్ర పన్నుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.శనివారం జరిగిన కేబినెట్ సమావేశంలో వ్యవసాయ కనెక్షన్లతో పాటు అన్ని గృహ కనెక్షన్లకూ ప్రీపెయిడ్ మీటర్లు బిగించాలని నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాబోయే మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లలోని పాత మీటర్లను తొలగించి, వాటి స్థానంలో ఈ కొత్త ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు చేయాలని చూస్తున్నారని తెలిపారు.గతంలో ప్రధాని మోదీ ఎంత ఒత్తిడి తెచ్చినా, రూ. 30,000 కోట్ల రుణం నిలిపివేసినా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మీటర్లు పెట్టడానికి అంగీకరించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే మీటర్లు బిగించాలని నిర్ణయించిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ రద్దు అవుతుందని, మోటార్లకు మీటర్లు వస్తాయని తాము హెచ్చరించిన విషయం ఇప్పుడు నిజమవుతోందని అన్నారు.వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించకముందే, ఇళ్లకు ప్రీపెయిడ్ మీటర్లు రాకముందే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అరాచకాలతో పాలన సాగిస్తోందని, ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అవకాశం వచ్చినప్పుడు కచ్చితంగా బుద్ధి చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు.



## ఇరాన్ అణ్వాయుధాలను
# కోరుకోవడం లేదు

- అణ్వాయుధాల కోసం తాము ప్రయత్నించడం లేదన్న ఇరాన్
- పశ్చిమాసియాలో అశాంతికి ఇజ్రాయెలే కారణమని ఆరోపణ
- ఇరాన్‌తో చర్చల్లో గణనీయమైన పురోగతి ఉందన్న అమెరికా
- హర్మూజ్ జలసంధిపై శుభవార్త రావచ్చని సంకేతాలు
- దేశ గౌరవంతో రాజీపడబోమని స్పష్టం చేసిన ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

**తెలంగాణ మే 24, నీలగిరివార్త**

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. అణ్వాయుధాలను తాము కోరుకోవడం లేదని, ఈ విషయంలో ప్రపంచానికి హామీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, అమెరికాతో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది."ఈ ప్రాంతంలో అశాంతిని కోరుకుంటున్నది తాము కాదు. జియోనిస్ట్ ప్రభుత్వం (ఇజ్రాయెల్) మాత్రమే యుద్ధాన్ని, అశాంతిని సజీవంగా ఉంచడానికి ప్రయత్నిస్తోంది" అని పెజెష్కియాన్ ఆరోపించారు. 'గ్రేటర్ ఇజ్రాయెల్' ప్రణాళికను ఇజ్రాయెల్ అనుసరిస్తోందని విమర్శించారు. దేశ గౌరవంతో చర్చల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని ఆయన తేల్చిచెప్పారు. ఇరాన్‌లో ఏ నిర్ణయమైనా సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్ఎన్ఎస్ సీ) పరిధిలోనే, సుప్రీం లీడర్ అనుమతితోనే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆదివారం న్యూఢిల్లీలో మాట్లాడుతూ, ఇరాన్‌తో దౌత్యపరమైన చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. రాబోయే గంటల్లో హర్మూజ్ జలసంధికి సంబంధించి 'శుభవార్త' వెలువడవచ్చని ఆయన సూచించారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరిని రూబియో మరోసారి పునరుద్ఘాటించారు.

## వరి సేకరణ ప్రక్రియపై
# వీడియో కాన్ఫరెన్స్

జిల్లా కలెక్టర్లు, అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్. నీలగిరివార్త మే 24**

వరి సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు ఎర్రమంజిల్‌లోని సివిల్ సప్లైస్ భవన్ నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లైస్ కమిషనర్ కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలందరూ నేరుగా లేదా ఆన్‌లైన్ ద్వారా హాజరుకావాలని ఆయన కోరారు.






## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు పోరాటం చేస్తానన్న రాహుల్..
# మండిపడ్డ బీజేపీ

**తెలంగాణ మే 24, నీలగిరివార్త**

నీట్ పేపర్ లీకేజీ ఘటనలో ప్రధాన బాధ్యుడిగా భావిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి డిమాండ్ చేశారు. "లక్షలాది మంది యువత వీధుల్లో ఉన్నప్పుడు.. 22 లక్షల మంది పిల్లల భవిష్యత్ ప్రమాదంలో ఉన్నప్పుడు ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై దృష్టా సారించకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు, భవిష్యత్‌లో ఇలా నీట్ పేపర్ లీకేజీ అరికట్టేలా తగిన చర్యలు తీసుకునేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంది" అని రాహుల్ గాంధీ అన్నారు. నీట్ పేపర్ లీక్, రద్దు జరిగినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ విమర్శలు చేస్తూనే ఉన్నారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్



## మూర్ఖులు
# ఎక్కడైనా ఉంటారు

- భారత పర్యటనలో ఉన్న రూబియో
- అమెరికాలో భారతీయ సమాజం గొప్పగా రాణిస్తోందని వ్యాఖ్య
- కొన్ని గంటల్లో ప్రపంచానికి ఒక శుభవార్త అందే అవకాశం ఉందన్న రూబియో

**తెలంగాణ మే 24, నీలగిరివార్త**

# ఎండలకు జాగ్రత్తగా ఉండండి

## -ప్రజలకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన

**దేవరకద్ర, మే 24 నీలగిరివార్త**



ప్రస్తుతం ఎండలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ప్రజలకు సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్యలో సాధ్యమైనంత వరకు బయటకు వెళ్ళరాదని సూచించారు. అలాగే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్, సాఫ్ట్ డ్రింక్స్, షుగర్ పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. సాల్ట్ ఎక్కువగా ఉన్న పదార్థాల జోలికి వెళ్ళరాదన్నారు. పగలు కాకుండా ఉదయం సాయంత్రం వేళల్లో పనులకు వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. బయటికి వెళ్లేటప్పుడు తలకు క్యాప్, టవల్ ధరించాలన్నారు. సాధ్యమైనంత వరకు కాటన్ దుస్తులు ధరించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

# ధాన్యం సేకరణ పై ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**తెలంగాణ మే 24, నీలగిరివార్త**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి అధ్యక్షతన ఈరోజు ఎర్రమంజిల్‌లోని సివిల్ సప్లయ్స్ భవన్ లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సహచర ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గార్లతో కలసి పాల్గొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లైస్ కమీషనర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, తేమ శాతం, తరుగు పేరుతో రైతులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వమని, 48 గంటల్లోపు మద్దతు ధర రైతుల ఖాతాల్లో జమ చేసేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా తన దృష్టికి తీసుకురావాలని మంత్రి వర్యులు కోరారు.



# లిఫ్ట్ ఇస్తామని నమ్మించి దోపిడీకి పాల్పడిన నిందితుడు అరెస్ట్: కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

## కారు కిరాయికి తీసుకొని దొంగతనాలు పాల్పడుతున్న యువత అరెస్ట్

## మైనర్ అని తెలిసి కారు కిరాయికి ఇచ్చిన యజమాని పైన కేసు నమోదు

**సిద్దిపేట జిల్లా నీలగిరివార్త మే 24**

రాజీవ్ రహదారిపై ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని, లిఫ్ట్ ఇస్తామని నమ్మించి దోపిడీకి పాల్పడుతున్న ముఠాను గౌరారం పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల నుండి చోరీ సొత్తుతో పాటు నేరానికి ఉపయోగించిన డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నారు.

**కేసు వివరాలు:**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శశి రంజన్ సింగ్ (24) బషీర్‌బాగ్‌లో నివసిస్తూ ట్రాన్స్‌పోర్ట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 22న రాత్రి 12 గంటల ప్రాంతంలో ఆయన పాతూరులోని బేయర్స్ క్రాప్ సైన్స్ కంపెనీలో పని ముగించుకుని, సికింద్రాబాద్ వెళ్లేందుకు ప్రజ్ఞాపూర్ బస్ స్టాప్ వద్ద వేచి ఉన్నాడు.

అదే సమయంలో సిద్దిపేటకు చెందిన ప్రధాన నిందితుడు వొలుసుల అలీఖేష్ (25) తన ముగ్గురు మైనర్ సహచరులతో కలిసి ఎనసానపల్లికి చెందిన రాజు అనే వ్యక్తి వద్ద యూ08+ఔ8840 నంబర్ గల స్విఫ్ట్ డిజైర్ కారును సెల్ఫ్ డ్రైవింగ్‌కు కిరాయికి తీసుకుని దొంగతనం కోసం తిరుగుతున్నారు. బస్ స్టాప్ వద్ద ఒంటరిగా ఉన్న శశి రంజన్ సింగ్‌ను గమనించి, తాము కూడా సికింద్రాబాద్ వైపు వెళ్తున్నామని నమ్మబలికి కారు ఎక్కించుకున్నారు. కారు కొంతదూరం వెళ్లిన తర్వాత గౌరారం గ్రామ శివారులోని ముట్రాజ్ పల్లి చౌరస్తా వద్ద రాజీవ్ రహదారి పక్కన ఆపారు. బాధితుడిని బెదిరించి అతని వద్ద ఉన్న బ్యాగు, రూ. 200 నగదు, మరియు వివో (ఎ×మూ¯56) మొబైల్ ఫోన్‌ను బలవంతంగా లాక్కుని, అతడిని కారులోంచి కిందకు నెట్టేసి పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు గౌరారం పోలీసులు కేసు నమోదు చేశారు.

**పోలీసుల దర్యాప్తు - నిందితుల అరెస్ట్:**

సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, లిగజ్వేల్ రూరల్ సర్కిల్ సీఐ రవి రాజులి పర్యవేక్షణలో లిగౌరారం ఎస్సై ఆరోగ్యంలి, సిబ్బంది మహేందర్ రెడ్డి, విష్ణు చందర్, పర్శరాములులతో కూడిన ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. రహదారిపై ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి కారు నంబర్ ఆధారంగా ఎన్సాన్ పల్లికి చెందిన యజమాని రాజును విచారించారు. నిబంధనలకు విరుద్ధంగా, మైనర్లను గమనించకుండా రోజుకు రూ. 3,500 చొప్పున ఆశపడి కారును కిరాయికి ఇచ్చినట్లు అతడు అంగీకరించాడు. నిందితుల పట్టుబడుట:లి సాంకేతిక పరిజ్ఞానం, ఫోన్ నంబర్ల ఆధారంగా నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**నిందితుల నేరచరిత్ర:**

ప్రధాన నిందితుడు వొలుసుల అలీఖేష్‌పై గతంలో సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో గంజాయి కేసు, టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రాత్రి వేళల్లో దొంగతనాల కేసులు ఉన్నాయి. అలాగే రెండవ నిందితుడైన (మైనర్) పై గతంలో పోక్సో కేసు ఉన్నట్లు విచారణలో తేలింది

**స్వాధీనం చేసుకున్న సొత్తు:**

నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కార్ (టి ఎస్08జిడబ్ల్యు8840) బాధితుడి బ్యాగ్, రూ. 200 నగదు బాధితుడి వివో (వివో వై56)మొబైల్ ఫోన్ నిందితులు వాడిన 3 మొబైల్ ఫోన్లు ప్రధాన నిందితుడు వొలుసుల అలీఖేష్‌ను రిమాండ్‌కు తరలించారు. మైనర్లకు, నేర చరిత్ర గలవారికి కారును కిరాయికి ఇచ్చిన కారు యాజమాని రాజుపై కూడా మోటార్ వాహనాల చట్టం కింద కేసు నమోదు చేశారు.సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, వాహనాలను కిరాయికి ఇచ్చే యజమానులు ఖచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలి. వాహనం తీసుకునే వారి గుర్తింపు పత్రాలు, ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ క్షుణ్ణంగా పరిశీలించి, నమ్మకస్థులైన వారికే వాహనాలు ఇవ్వాలి. నిబంధనలు ఉల్లంఘించి మైనర్లకు, అపరిచితులకు వాహనాలు ఇస్తే వారిపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు హెచ్చరించారు.



# జిల్లాలో 65 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి..

## పది రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తాం.

## ముమ్మరంగా ధాన్యం కొనుగోలు.

**(మెదక్ జిల్లా నీలగిరివార్త మే 24 )**

ప్రతి గింజను ప్రభుత్వం కొంటుంది..ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నాం..10 కేంద్రాల్లో కొనుగోలు పూర్తి..50134. రైతుల నుండి.ఇప్పటి వరకు 2,41,574.680 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు..ఇప్పటివరకు 34,460 రైతులకు. రూ.379.47 కోట్లు జమ..ధాన్యం నిలువ చేసేందుకు 10 ఇంటర్మీడియట్ గోడౌన్లు ఏర్పాటువెంట వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ..రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి..జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఇప్పటివరకు జిల్లాలో సుమారు 65 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిందనీ, మిగిలిన కొనుగోళ్లను కూడా వచ్చే 10 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ మేరకు ఆదివారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, కొనుగోలు సంస్థలు, రైస్ మిల్లర్లు, రవాణా విభాగాలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 65 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళు పూర్తి అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 50134. రైతుల నుండి.ఇప్పటి వరకు 2,41,574.680 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.. చేసినట్టు వెల్లడించారు.34,460 రైతులకు. రూ.379.47 కోట్లు జమ.. చేసినట్లు తెలిపారు. మిగతా అమౌంటు ఒకటి రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. రైతులకు వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గత నాలుగు రోజుల్లోనే 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని తెలిపారు. జిల్లాలో 10 ఇంటర్మీడియట్ గోడౌన్లు ఏర్పాటు చేసి ధాన్యం నిలువ చేసే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు . తద్వారా. కొనుగోలు వేగం పుంజుకుందని తెలిపారు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ, లోడింగ్--అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైతే అదనపు కేటాయింపులు కూడా చేపడుతున్నామని తెలిపారు.మరో 10 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రోజువారీ లక్ష్యాల వారీగా మిగిలిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం, లారీలు.. ఇతర రవాణా వాహనాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచడం, రైతులకు తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిగిలిన ప్రక్రియను మరో 10 రోజుల్లో విజయ వంతంగా పూర్తి చేయడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. 24 గంటల పాటు అధికారులు అందుబాటులో ఉంటూ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నామని జిల్లా యంత్రాంగం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



# రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

## ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణారావు,

**( సిద్దిపేట జిల్లా నీలగిరివార్త మే 24 )**



పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము, జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్- గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కే . హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో ప్రతిరోజు వరి ధాన్యం ప్రక్రియ పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని, వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు సీఎంఆర్ ప్రక్రియ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తనూజ,జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా సహకార అధికారి, తదితరులు పాల్గొన్నారు

## తమిళనాడులో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం

# అమలుకు రంగం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

ఈ తొలి కీలక నిర్ణయం లక్షలాది కుటుంబాలకు ఊరటనిస్తుందని భావిస్తున్నారు.ఈ పథకం అమలు కోసం తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎచీూణజూ) తమ బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేస్తోంది. ప్రభుత్వ నూతన విధానానికి అనుగుణంగా అర్హుల గుర్తింపు, సబ్సిడీ లెక్కింపు, బిల్లుల జారీ వంటి మార్పులను సాఫ్ట్‌వేర్‌లో పొందుపరిచినట్లు టీఎన్‌పీడీసీఎల్ అకౌంట్స్ విభాగం వెల్లడించింది. క్షేత్రస్థాయి సిబ్బందికి దీనిపై పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన వినియోగదారులకు ఎలాంటి 200 యూనిట్ల వరకు ఉచితంగా సరఫరా చేస్తారు. రాష్ట్రంలో మొత్తం 2.46 కోట్ల గృహ విద్యుత్ కు సుమారు రూ. 235 వరకు తగ్గే అవకాశం ఉంది. అయితే, 500 యూనిట్లకు మించి వాడే 34.24 లక్షల మందికి మాత్రం పాత పద్ధతిలోనే 100 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రయోజనం కొనసాగుతుంది.ఈ పథకం ద్వారా అయ్యే అదనపు ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. మే 10న ప్రభుత్వం ఈ ప్రకటన చేసిన వెంటనే సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ ప్రక్రియను ప్రారంభించారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాల ఖర్చు తగ్గించడమే లక్ష్యంగా ఈ సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

# జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు పోరాటం చేస్తానన్న రాహుల్..

మొదటి పేజీ తరువాయి

చేస్తూనే ఉన్నారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. దేశంలో అస్థిరత సృష్టించేందుకు, మోదీ ఆధ్వర్యంలోని ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకే రాహుల్ ప్రయత్నిస్తున్నారని బీజేపీ విమర్శించింది. ప్రతిపక్షాలు, విదేశీ శక్తులు కలిసి రాహుల్ గాంధీ ద్వారా దేశంలో భారీ కుట్రకు తెరలేపాయని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ విమర్శించారు. ఏడాదిలో ప్రభుత్వాన్ని కూల్చాలనుకుంటున్నారని చెప్పారు. దేశంలో అరాచకాన్ని వ్యాపింపజేసేందుకు కుట్ర జరుగుతోందన్నారు. ప్రజలు వరుసగా బీజేపీకి మద్దతు తెలపడంతో కాంగ్రెస్ పార్టీ నిరాశలో ఉందన్నారు. రాహుల్, అతడి సన్నిహితులు దేశానికి వ్యతిరేకంగానే ఉంటారని మంత్రి విమర్శించారు. రాహుల్ గాంధీని, ప్రతిపక్షాల్ని ఆయన టూల్ కిట్ గ్యాంగ్‌గా వర్ణించారు.

# మూర్ఖులు ఎక్కడైనా ఉంటారు

మొదటి పేజీ తరువాయి

భారత పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కలిసి న్యూఢిల్లీలో నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో పలు విషయాలను పంచు కున్నారు.అమెరికాలో భారతీయులపై జరుగుతున్న జాత్యహంకార దాడులపై రూబియో స్పందించారు. అమెరికా సమాజంలోని జాత్యహంకారమే ఈ దాడులకు కారణమనే వాదనను తోసిపుచ్చారు. "ప్రపంచంలోని ప్రతి దేశంలోనూ మూర్ఖులు ఉంటారు, కొన్ని సంఘటనల ఆధారంగా మొత్తం దేశాన్ని అంచనా వేయలేము" అని వ్యాఖ్యానించారు. అమెరికాలో భారతీయ సమాజం అత్యంత విజయవంతమైన, గౌరవప్రదమైన సమాజంగా ఉందని, వ్యాపారం, సాంకేతికత, వైద్య రంగాల్లో అద్భుతంగా రాణిస్తోందని కొనియాడారు.మరోవైపు, ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించి రాబోయే కొన్ని గంటల్లో ప్రపంచానికి ఒక శుభవార్త అందే అవకాశం ఉందని రూబియో వెల్లడించారు.

# రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు కేబినెట్ ఆమోదం..

జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.హైదరాబాద్ నగర కోర్ పట్టణ ప్రాంతంలోని 24 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో కూడా 1 లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని మంత్రిమండలి తీర్మానించింది. ఈ ప్రాంతంలో ఇంటి స్థలం ఉన్న వారు తక్కువగా ఉన్నందున నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రస్తుతం వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే స్థలాలను గుర్తించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది.రాష్ట్రంలో 15 వేల కుటుంబాలు పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్నట్టు వివిధ సర్వేల్లో వెల్లడైన నేపథ్యంలో, ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించాలని మంత్రిమండలి తీర్మానించింది.మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ఈ వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి తెలంగాణలోని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడానికి మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది.2027లో ప్రతిష్టాత్మక గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనుల కోసం రూ.1000 కోట్లను కేటాయించింది.విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్‌డీఎస్‌ఎస్ పథకంలో చేరేందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు సహకార మార్కెటింగ్ సంఘాలను మార్క్‌ఫెడ్‌లో, అలాగే గ్రామీణ మౌలిక వసతుల సంస్థను హాకాలో విలీనం చేయాలని మంత్రిమండలి తీర్మానించింది.2030 నాటికి ప్రపంచంలోని తొలి 5 జీవ విజ్ఞాన కేంద్రాల్లో ఒకటిగా తెలంగాణను నిలబెట్టాలన్న సంకల్పంతో "తదుపరి తరం జీవ విజ్ఞాన విధానం 2026--30"కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దావోస్ పర్యటన సందర్భంగా ఈ విధానాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రకటించారు.వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలతో పాటు 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా విధానం రూపకల్పన జరిగింది. జీవ విజ్ఞానం, ఔషధ తయారీ, జీవసాంకేతికత, వైద్య ఆవిష్కరణ రంగాల్లో భారీ పెట్టుబడులకు తెలంగాణను గమ్యస్థానంగా మార్చే దిశగా ఈ విధానాన్ని రూపొందించారు.యువతకు పరిశోధన, తయారీ, డిజిటల్ ఆరోగ్యం, ప్రపంచ ఆవిష్కరణ రంగాల్లో మంచి అవకాశాలు కల్పించాలని, ఇప్పటివరకు ఎక్కువగా తయారీ రంగంపైనే దృష్టి ఉండగా, ఇక నుంచి ఆవిష్కరణ, పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డీ) విభాగాలను కూడా పరిశ్రమలుగా గుర్తించే విధంగా విధానంలో మార్పులు తీసుకురావాలని మంత్రిమండలి నిర్ణయించింది.

# స్వేచ్ఛ వాయువు మునీర్..





ఐదు దశాబ్దాల క్రితం భూస్వాములు వారి గుండాల దౌర్జన్యానికి బలి అయిన సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంత ప్రజానీకానికి జరిగిన అన్యాయానికి కలత చెందిన నునుగు మీసాల యువకుడు పోరు మార్గాన్ని ఎంచుకున్నారు. గని ప్రమాదంలో గాయపడ్డ కార్మికులకు అత్యవసర సమయంలో రక్తదానం చేసి నలుబై ఏళ్ల క్రితం రక్తదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మానవతామూర్తి. సింగరేణి అధికారుల నుండి కోల్ ఇండియా బృందం వారు ముక్తకంఠంతో పలికారు అతడు సిరుల తల్లి ముద్దు బిడ్డ, సింగరేణి గుండె చప్పుడు, సత్యం, సమత అనివేషణలో బాటసారి, బాటలో తిరుగుబాటు యోధుడు కార్మికులు, శ్రామికుల కోసం పోరాడే నాయకుడు అని అన్నారు. కమ్యూనిస్టు తరం నాయకులు చెప్పారు, అసమానత కొలిమిలో ఆరనిఅగ్ని జ్వాల పైన ధిక్కార స్వరం, పిడికెడంతా ఆత్మ గౌరవం ఉన్న కమ్యూనిస్టులకె కమ్యూనిస్టు అని అన్నారు. అక్షరాలు తెలియని ఆదివాసీయులకే కాకుండా సంస్థ ప్రజానీకానికి తమ హక్కులు, తమ సంపద గురించి తమ యాస భాషతో తేలియజెప్పినా మానవ హక్కుల గురువులు కె.జీ కన్నబిరన్, కందల బాలగోపాల్ సర్ లాంటి వారు ఎందరో మహనీయులు తనను లోకదివక్త అన్నారు. నాలుగు దశాబ్దాల జర్నలిస్ట్ వృత్తిలో అక్షరాలతో కవాతు చేయించి సామాజిక ఉద్యమాలకు సంగిభావం తెలుపుటలో స్పందించిన కలం యోధుడు. సమాజ శ్రేయస్సు కొరకు, జర్నలిస్టులు, సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం విరామం లేకుండా చివరి నిమిషం వరకు అహర్నిశల శ్రమించారు. సింగరేణి హక్కుల దిగ్గజంగా, అసాధారణ మేధావిగా, పాలితుల కష్టసుఖాలను పాలకులకు వివరించిన సామాన్యుడిగా మంత్రులు ముఖ్యమంత్రులతో జరిగిన వాదన పటిమలో అసామాన్యుడిగా, కార్మిక హక్కులు కాపాడడంలో అనితర సాధ్యుడిగా సింగరేణి చరిత్రలో ఓ గొప్ప చరిత్రగా సింగరేణి ప్రాంత ప్రజలు గుండె చప్పుడుగా నిలిచిపోయిన సీనియర్ జర్నలిస్ట్ స్వర్గీయ మునీర్ సార్ మొదటి వర్ధంతి సందర్భంగా నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ ప్రత్యేక కథనం..

అణచివేతలు, ఆంక్షలు, బానిసత్వం లేకుండా ప్రజలు స్వేచ్ఛగా ప్రశాంతంగా జీవించే వాతావరణం కోసం తన స్వేచ్ఛాను త్యాగం చేసిన మునీర్ జీవితం గని కార్మికుల ఆరాట పోరాటాలను తెలిపే గ్రంథాలయం లాంటిది. సింగరేణి ఉద్యోగి గౌస్ హలీమా బేగం దంపతులకు బెల్లంపల్లి పట్టణంలో 14.12.1959లో మునీర్ జన్మించారు. తండ్రి గౌస్ ఉద్యోగ రీత్యా బదిలీ కావడంతో మందమర్రి ఏరియాకు వచ్చి స్థిరపడ్డారు. మునీర్ కార్మెల్ పాఠశాలలో చదువుకుంటున్న సమయం నుండే తన సోదరుడు ప్రస్తుత అడ్వికెట్ సంధానితో కలిసి చిన్న చిన్న పనులు చేసుకోవడం సంపాదించిన డబ్బుతో తోటివారికి సహాయసహకారాలు అందిస్తూ ఉండేవారు. సిపిఐ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంలో క్రియాశీల పాత్ర పోషిస్తు కాలరి ప్రాంతంలో విద్యావ్యవస్థ బలోపేతం కోసం మునీర్ సహా ఇతర మిత్రులు ఎంతగానో కృషి చేశారు. కేరళకు చెందిన విద్యావంతుడు వీ.టి అబ్రహాం ఝార్ఖండ్ రాష్ట్రంలో తన ఉద్యోగానికి రాజీనామా చేసి మందమర్రికి వచ్చి పట్టణంలోని ఓల్డ్ సినిమా హాల్ వద్ద గతంలో ఉండే సీపీఐ కార్యాలయంలో టైపిస్ట్ గా చేరారు. మందమర్రి ఫ్యూడల్ వ్యవస్థలో అత్యాచారాలు, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోవటం వంటి ఘటనలతో ప్రజలను సంఘటితం చేయడంలో అబ్రహాం, మునీర్ ముందు ఉండటం ప్రజలకు అండగా నిలవడంతో భూస్వామికి అయిన కిరాయి రౌడీలకు కంటగింపుగా మారారు. మరోవైపు సింగరేణిలో ఉద్యోగం సాధించి కార్మికుడిగా కార్మికుల కనీస సదుపాయాలు, కార్మికుల, రైతుల సమస్యల పై పోరాటం చేయడం విరామం లేకుండా సాగింది. స్థానిక భూస్వామి దౌర్జన్యాన్ని నిరసిస్తూ జరిగిన ర్యాలీలో సినిమా హాల్ అగ్నికి ఆహుతి కావడం అనంతరం హైదరాబాద్ నాగపూర్ జాతీయ రహదారి పైకి చేరుకున్న ర్యాలీకి పోలీసులకు వాగ్వాదం జరగడంతో పోలీస్ కాల్పులు జరపడం ఆ కాల్పుల్లో కార్మికులు మరణించడం అనేకమంది తూటాల గాయాలకు గురయ్యారు. భూస్వామి హత్య కేసులో మునీర్ జైలు జీవితం గడపటం జైల్ నుండి విడుదలైన తర్వాత జర్నలిస్ట్ తన ప్రయాణం మొదలు పెట్టారు. గోదావరిఖని చౌరస్తాలో కార్మికులే తన కుటుంబంగా ఆదర్శ వివాహం చేసుకొని సమాజంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు భాగ్యలక్ష్మి లాంటి ఎంతోమందికి ప్రేమ వివాహాలు చేసి అండగా నిలిచారు. నిర్బంధంలో నిజాలను వెలుగులోకి తెచ్చి కోల్ బెల్ట్ సమస్యలకు అసెంబ్లీ సాక్షిగా పాలకులు పరిష్కారం చూపడంలో జర్నలిస్ట్ మునీర్ సార్ గొప్ప స్థానం పొందారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఢిల్లీ నోయిడా దాకా అగ్గి రాజేసిన సింగరేణి కార్మికుల సమ్మెకు వ్యూహకర్త, మార్గదర్శకులుగా మునీర్ సార్ అందించిన సేవలు మరువలేనివి. ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధులకు నిర్మొహమాటంగా చెప్పే మునీర్ సార్ ఎంతో బాధ్యతతో మోసిన బండ కింద బ్రతుకుల భారాన్ని తెలంగాణ తల్లికి ఆభరణంగా అందించి గత సంవత్సరం మే 25 తేదీన అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు. మునీర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఐ పార్టీ నాయకులు సలేంద్ర సత్యనారాయణ, భీమనాధుని సుదర్శన్, యాదిరెడ్డి అధ్వర్యంలో మందమర్రి మార్కెట్ లోని వీ.టి అబ్రహాం సార్ స్థూపం వద్ద సభ ఏర్పాటు చేసి ఘన నివాళులు అర్పించనున్నారు..

# రాష్ట్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలకు ఆమోదం

### 2.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు.. జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం

**హైదరాబాద్ నీలగిరి వార్త. మే 24 :**

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. రెండో విడతగా 2.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇండ్లు కేటాయించాలని నిర్ణయించింది. జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో సీఎం చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని నిర్ణయించారు. గోదావరి పుష్కరాల పనులకు రూ.1000 కోట్లు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ భూ సేకరణకు రూ.587 కోట్లు కేటాయించారు. రాష్ట్రాన్ని లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దే నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-30కు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది.




# కంటి వెలుగు పంచుతున్న "డాక్టర్ ఎమ్మెల్యే"కు హెల్త్ కేర్ ఎక్స్‌లెన్స్‌అవార్డు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 24,నీలగిరి వార్త.**

. ప్రజాసేవతో పాటు వైద్య సేవలను సమానంగా కొనసాగిస్తూ వేలాది మందికి చూపు ప్రసాదిస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్‌కు ప్రతిష్టాత్మక "హెల్త్ కేర్ ఎక్స్‌లెన్స్ అవార్డు" లభించింది. నేత్ర వైద్య నిపుణుడిగా సేవలందిస్తూ పేద రోగులకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్న ఆయన సేవలను గుర్తిస్తూ జీ తెలుగు న్యూస్ ఈ అవార్డును ప్రకటించింది.1989లో విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్ సంజయ్ కుమార్, 1992లో కర్ణాటకలోని జేజేమ్ మెడికల్ కాలేజ్ నుంచి ఎం ఎస్ ఆప్తమాలజీ పూర్తి చేశారు. మెట్‌పల్లిలో వైద్య సేవలు ప్రారంభించి, ప్రస్తుతం జగిత్యాలలో 'పావని కంటి ఆసుపత్రి' ద్వారా సేవలందిస్తున్నారు. "ఎమ్మెల్యే సంజయ్ చేయి తగిలితే కంటి సమస్యలు త్వరగా నయమవుతాయి" అనే విశ్వాసం ప్రజల్లో నెలకొనడం ఆయన వైద్య నైపుణ్యానికి నిదర్శనం.ఎంత బిజీ రాజకీయ షెడ్యూల్ ఉన్నప్పటికీ ప్రతిరోజూ 10 నుంచి 20 వరకు కంటి శస్త్రచికిత్సలు నిర్వహించడం ఆయన ప్రత్యేకత. ఇప్పటివరకు లక్షకు పైగా ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు.2014లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సంజయ్ కుమార్, 2018లో జగిత్యాల ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సేవను కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే వైద్య వృత్తిని కొనసాగిస్తూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం వల్ల ప్రజలు ఆయనను ప్రేమగా "డాక్టర్ ఎమ్మెల్యే"గా పిలుస్తున్నారు.రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జీ . కిషన్ రెడ్డి మరియు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ అడ్లూరి చేతుల మీదుగా డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ అవార్డును అందుకున్నారు.



# జూల వంశీని దారుణంగా హత్య చేసిన వారిపై , హత్య నేరం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి,

### జూల వంశీ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు కవ్వంపెల్లి సతీష్, ఇరుగురాల భాగ్యలక్ష్మి..

**ద్వారకా నగర్ మే 24 నీలగిరి వార్త.**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె గ్రామంలో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన జూల వంశీని అకారణంగా హత్య చేసిన వారిపై హత్య నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులను కోరారు, ఈ మేరకు ఆదివారం డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కవ్వంపల్లి సతీష్, ఇరుగురాల భాగ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, లు సింగిరెడ్డిపల్లి గ్రామంలోని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు, జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రేమ వ్యవహారంలో హత్యకు గురైన జూ ల వంశీ విషయంలో, గౌడ సామాజిక వర్గానికి చెందిన నీలం అలేఖ్య పూర్తి స్థాయిలో పాత్ర ఉందని, అన్నారు, అలేఖ్య తన ప్రేమ విహారం బయటపడటంతో ప్లాన్ ప్రకారం అలేఖ్య భర్త ముందూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నీలం నవీన్, నీలం అలేఖ్య, ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన బుర్ర భాస్కర్ తో పాటు మరో కొద్దిమంది హైదరాబాదులో హత్య చేసి మంతిని సమీపంలోని గాడిదల గండి లో పడవేశారని ఆరోపించారు, జూల వంశి దారుణ హత్య ముగ్గురితో




జరగలేదని మరో కొంతమంది ఈ హత్యతో సంబంధం ఉంటుందని నిష్పక్షపాతంగా విచారణ జరిపి హత్య లో పాల్గొన్న వారిని కూడా గుర్తించి పోలీసులు తక్షణమే వారిని అరెస్టు చేయాలని కోరారు, హైదరాబాదులో చంపి కారులో వేసుకొని 250 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించి గాడిదల గండిలోలో పడవేసే ధైర్యం ఆ ముగ్గురికే ఉండదని ఇందులో కొంతమందిని తప్పించే ప్రయత్నం జరిగిందన్నారు, పోలీసులు వారిని కూడా గుర్తించి వారిపై కూడా హత్య కేసు ఎస్సీ ఎస్టీ అట్టాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు, జూల వంశీ కుటుంబానికి అండగా ఉంటామని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించి వారికి నష్టపరిహారం కూడా ఇప్పించే ప్రయత్నం చేస్తామని డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జూల వంశీ కుటుంబ సభ్యులకు భరోసా



# తెలంగాణ రక్షణ సేన టి ఆర్ ఎస పార్టీ రామగుండం నియోజ వర్గం ఇంచార్జీగా అందే సదానందం

### టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత

### కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపిన రామగుండం ఇంచార్జ్ అంద సదానందం

**గోదావరిఖని మే 24 నీలగిరి వార్త.**

తెలంగాణ రక్షణ సేన పార్టీ టీఆర్ఎస్ రా మగుండ నియోజక వర్గం ఇంచార్జీగా తెలంగాణజాగృతసాంస్కృతిక విభాగం రాష్ట్రఅధ్యక్షులకొనసాగుతున్న అందె సదానందం ని టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత నియమించారు.ఈ సందర్భంగా అందె సదానందం మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మే 20 నుండి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జెండా పండుగ కార్యక్రమాల సందర్భంగా నియోజక వర్గం ఇంచార్జ్ లను ప్రకటించడం జరిగిందని,ఇందులో భాగంగా రామగుండం నియోజక వర్గం ఇంచార్జ్ గా తనను నియమించడం జరిగిందని , ఈ అవకాశం కల్పించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత కి అందె సదానందం ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. పార్టీ జెండా పండుగ కార్యక్రమాన్ని రామగుండం నియోజక వర్గం లోని ప్రతి డివిజన్ లో మరియు అంతర్గాం,పాలకుర్తి మండలాలలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, పార్టీ కార్యక్రమాలను విస్తరించడానికి మరియు బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అందె సదానందం తెలిపారు.

# 88.60 కోట్ల అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ యు ఐ డి ఎఫ్ నిధులతో రామగుండంనగరంలో నీటి సరఫరా మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నాం

### రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి

**గోదావరిఖని మే 24 నీలగిరి వార్త.**

88. 60 కోట్ల యుఐడిఎఫ్ నిధులతో నగరంలో నీటి సరఫరా మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు.. ఈ మేరకు శనివారం పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం, మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పాటు సంబందిత కాంట్రాక్టర్ తో ఆయన సమీక్షించారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సరఫరా అభివృద్ధి పనుల్లో భాగంగా కొత్తగా నిర్మించబోయే ఎనిమిది ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్లకు స్థలం గుర్తించాలని మునిసిపల్ ఇంజనీరింగ్ , పట్టణ ప్రణాళికాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన స్థలాలు గుర్తించిన పక్షం లో ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ సహకారంతో ఆయా సంస్థల ఉన్నత అధికారులతో సంప్రదించి స్థలం కేటాయిశీచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు నీటి సరఫరా ఇవ్వని లేదా పాక్షిక నీటి సరఫరా ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు , పి . కె , రామయ్య కాలనీ లాంటి ప్రాంతాల్లో ఇ ఎల్ ఎస్ ఆర్ నిర్మించినట్లయితే లింగాపూర్ , మేడిపల్లి తదితర ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ప్రాజెక్ట్ లో భాగంగా 76 కిలో మీటర్ల మేర డిస్ట్రీ బ్యూషన్ పైప్ లైన్ నెట్ వర్క్ నిర్మించడం జరుగుతుందని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లీకేజీలు కాకుండా నాణ్యతతో డి ఐ పైప్ లైన్ వేసినట్లయితే ఎక్కువ కాలం మన్నిక గా ఉండే అవకాశాలు ఉన్నందున ఆ దిశగా ఆలోచన చేయాలని మేయర్ అన్నారు. పనులు త్వరగా ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర , పబ్లిక్ హెల్త్ డి ఇ నరసింహ స్వామి , మున్సిపల్ డి ఇ జగదీశ్వర్ , ఎ ఇ లు మీర్ , మనోజ్ , మౌనిక , కోయ కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధి రావత్ తదితరులు పాల్గొన్నారు.పేద ప్రజల సంక్షేమమే తమ ప్రజా ప్రభుత్వం ధ్యేయమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఎన్ టి పి సి లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో రెండవ డివిజన్ లబ్దిదారులకు శనివారం ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మహిళలను మహాలక్ష్మీగా భావించి వారి సంక్షేమం కోసం ప్రభుత్వశీ అనేక పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఉచిత ఆర్ టి సి బస్సు ప్రయాణం , సబ్సిడీ గ్యాస్ , ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కోట్లాది రూపాయల రుణాలు ఇప్పించి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రోత్సాహం అందిస్తున్నదని అన్నారు. రామగుండం నగరాన్ని పరిశు భ్రంగా ఉంచడంలో మహిళలదే కీలక పాత్ర అయినందున నగర పాలక సంస్థకు సహకరించి తమ ఇంటిని ఉంచుకున్నశీత శుభ్రంగా పరిసరాలను కూడా ఉంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు వెంగళ బాపు, కొలని కవిత , గట్ల రమేష్ , వడ్లూరి రవి , తదితరులు పాల్గొన్నారు

# క్రీడల్లో నైపుణ్యత పెంపొందించుకోవాలి :సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

వేసవి శిక్షణను క్రీడాకారులు ఉపయోగించుకొని క్రీడల్లో నైపుణ్యతను పెంపొందించుకోవాలని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 42 రోజులపాటు వేసవి క్రీడా శిక్షణలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు నడిగూడెం గ్రామానికి చెందిన ఒకటో వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్ తన తండ్రి కీర్తిశేషులు దున్నా లింగయ్య జ్ఞాపకార్థం 50 మంది క్రీడాకారులకు క్రీడలకు చెందిన టీ షర్టులను సర్పంచ్ దున్నా శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి కాలంలో సమయాన్ని వృధా చేయకుండా క్రీడల్లో శిక్షణ పొందటం చాలా సంతోషకరమని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయని దీంతోపాటు గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా క్రీడా శిక్షణ ఇస్తున్న పిడి నాగేశ్వరరావును,క్రీడా దుస్తుల దాత దున్నా శ్రీకాంత్ ను శాలువాలతో క్రీడాకారులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ కరుణాకర్,ఉపాధ్యాయులు మేరాజుద్దీన్,ఇంతియాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు చింతల రమేష్,క్రీడాకారులు మల్లీ, సమద్,అజయ్ ఆకాష్ షకీల్,దున్నా సురేష్ తదితరులు పాల్గొన్నారు..



# ఒకేషనల్ ట్రైనర్‌కు ఘన సన్మానం

## భాను ఆప్టికల్ అధినేత పి. రమణారెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

స్థానిక భాను ఆప్టికల్ అధినేత పి. రమణారెడ్డి ఆధ్వర్యంలో ఒకేషనల్ ట్రైనర్ (వృత్తి విద్యా శిక్షకులు) అశోక్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. సమాజంలో వృత్తి విద్యా నైపుణ్యాలను పెంపొందిస్తూ, యువతకు ఉపాధి మార్గాలు చూపుతున్న ట్రైనర్ల సేవలు ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా రమణారెడ్డి కొనియాడారు.?ఈ కార్యక్రమంలో శ్రీ పి. రమణారెడ్డి మాట్లాడుతూ... యువత కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, స్వయం ఉపాధిని ఇచ్చే వృత్తి విద్యా కోర్సులపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో ఒకేషనల్ ట్రైనర్ల పాత్ర కీలకమైనదని, వారిని గౌరవించుకోవడం మన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. అనంతరం ట్రైనర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.?"యువతకు నైపుణ్యాలను అందించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న వృత్తి విద్యా శిక్షకులను ప్రోత్సహించడం మనందరి కర్తవ్యం పి. రమణారెడ్డి, అధినేత భాను ఆప్టికల్స్ ఈ సన్మాన కార్యక్రమంలో భాను ఆప్టికల్స్ సిబ్బంది, విద్యార్థులతో పాటు ప్రముఖులు ముసిని అంజన్, కొండల్ తదితరులు పాల్గొని ట్రైనర్‌కు తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



# నిరసించిన ఆవు దూడల పశువుల రవాణా అడ్డగింత

## ఆరు దూడల దూడలను గోశాలకు తరలింపు

**దేవరకొండ నీలగిరి వార్త**

నిరసించిన ఆవు దూడలను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు గుర్తించి తనిఖీ చేశారు. కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ తన సిబ్బందితో కలిసి నిర్వహించిన వాహన తనిఖీల్లో.. ఖా08ఖ+ 8932 నెంబర్ గల బొలెరో వాహనంలో ఎలాంటి ఆహారం, నీరు లేకుండా క్రూరంగా కట్టిపడేసిన ఆరు మగ దూడలను గుర్తించి రక్షించారు. ఈ వాహనాన్ని తరలిస్తున్న వ్యక్తి?కల్వకుర్తికి చెందిన మహమ్మద్ రియాజ్ ఈ పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు, రక్షించిన దూడలను సురక్షితంగా గోశాలకు తరలించారు.



# "అకాలమరణం చెందిన పనస సైదులు కుటుంబానికి గణేష్ యూత్ ఆధ్వర్యంలో చేయూత"

## కొడుకుని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న మహిళ పనస వెంకటమ్మ,కు

## మానవత్వం చాటుకుని గృహాన్ని నిర్మించి అందజేసిన దాతలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 24**

మునగాల: మండలపరిధిలోని కలకోవగ్రామంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది.తన కొడుకుని కోల్పోయి ఇల్లు లేక ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న పనస వెంకటమ్మ, ఒక పేద మహిళ గ్రామస్తులు, దాతలు కలిసి,నూతనగృహాన్ని నిర్మించి అందజేశారు.ఈసందర్భంగా గ్రామపెద్దలు,ఉద్యోగస్తులు,యువకులు, దాతలు కలిసి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళకు ధైర్యం చెప్పారు. "సమాజంలో ఎవరూ ఒంటరిగా ఉండకూడదు" అనే సందేశంతో అందరూ ఒక్కటై ఈసహాయం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.దాతల సహకారంతో నిర్మించిన ఈఇంటిని మహిళకు అధికారికంగా అందజేయగా, ఆమెభావోద్వేగానికి గురై సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలోని యువత,పెద్దలు కలిసిచేసిన, ఈసేవాకార్యక్రమం అందరికీ ఆదర్శంగానిలిచింది.ఈకార్యక్రమంలోగ్రావ ుమాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు,మాజీ ఎంపీటీసీ సభ్యులు గన్న భవాని నరసింహారావు,ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్, సొసైటీ డైరెక్టర్ మండవ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి పనస విజయ్, కుడుముల వీరయ్య, వార్డు సభ్యులు సిద్దుల వీరయ్య,పాతకోట్ల రమణ సోమయ్య, బొడ్డుపల్లి సావిత్రి శ్రీనివాస్, ఇంటిని నిర్మాణం పూర్తి చేసిన మేస్త్రి సిద్దుల నాగేశ్వరరావు,గణేష్ యూత్ సభ్యులు పనసకోటి, కొంపెల్లి ప్రశాంత్, బెల్లంకొండ మధు,తొండల నరేష్ సిమ్మట గోపి,మండవ ప్రవీణ్, పనస వీరకోటయ్య, మండవ ఎంకన్న, ప్రముఖులు,దాతలు, యువకులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# మునగాల మండలకేంద్రంలో మాస్తిన్ కులస్తుల ఐక్యవేదిక బహిరంగ సభలో పాల్గొన్న కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 24**

మునగాల:ఆదివారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మాస్టిన్ కులస్తుల ఐక్యవేదిక మరియు బహిరంగ సభలో పాల్గొన్న కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్యయాదవ్,ఈసందర్భంగామాజీశాస నసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ, ప్రధానంగా మాస్టిన్ కుల సభ్యులు ఎదుర్కొంటున్న సమస్య కుల ధృవీకరణ పత్రంలో మాస్టిన్ కులాన్ని పొందుపరచాలని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలలో లబ్ధిదారులకు సరైన లబ్ధి ఈ మాస్టిన్ కులానికి చేకూర్చట్లేదు అని ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రత్యేక కేటాయింపు చేయాలని, వివక్షతకు గురి అవుతున్నారని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా ఆదరణ కరువై సహకారం కోసం ఎదురుచూస్తున్న ఈ మాస్టిన్ కులాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని వారికి ప్రభుత్వ పథకాల కేటాయింపులలో సమానత్వం కల్పించాలని కోరారు . బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాస్టిన్ కులాన్ని అన్ని విధాలుగా ఆదుకున్నదని గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాస్టిన్ కులానికి అన్ని విధాల సహకరించామని కోదాడ పట్టణంలో సాలార్జంగ్ పేట, అంబేద్కర్ కాలనీలలో సభలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఇండ్ల స్థలాల కేటాయింపు చేశామని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలలో అన్ని కులాల వారిగానే మాస్టిన్ కులానికి సమానత్వాన్ని కల్పించామని తెలియజేశారు , కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని అన్ని కులాల వారికి అన్ని విధాల అండగా ఉన్నదని కొనియాడారు మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సీ కుల జాబితాలో మాస్టిన్ కులాన్ని చేర్చే విధంగా పోరాడతానని తెలియజేశారు.





# బరాఖత్ గూడెంలో ఘోర రోడ్డు ప్రమాదం..

## రెండు బైకులు ఎదురెదురు ఢీ

## - ఇద్దరు యువకులు మృతి

## - ఒకరికి పరిస్థితి విషమం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 24**

మునగాల:మండల పరిధిలోని బరాఖత్ గూడెంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి 7గంటల సమయంలో బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన నారగాని వెంకట కుమార్ గ్రామంలోని సర్వీస్ రోడ్డు గుండా గ్రామంలోకి వస్తుండగా, కోదాడ పట్టణానికి చెందిన అఖిల్, మణికంఠ, నాని లు బైకు పై కోదాడ వైపు వెళ్తూ గ్రామపంచాయతీ సమీపంలో యువకులు ప్రయాణిస్తున్న రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.ప్రమాదం తీవ్రంగా ఉండటంతో గమనించిన స్థానికులు వెంటనే 108 సమాచారం అందించి కోదాడ కు తరలించారు.. కోదాడలో చికిత్స పొందుతూ మణికంఠ, వెంకట్ కుమార్ లు మృతి చెందారు, అఖిల్ కు తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది స్టాలిన్, నరేశ్ లు తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఈ ప్రమాదానికి కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ను కలిసిన ఉద్యమ నేత చిర్ర రవీందర్ యాదవ్, బి ఆర్ ఎస్ శ్రేణులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మెంబర్షిప్ ఇంచార్జిగా నియమితులైన శంబిపూర్ రాజు ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమకారుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి, ప్రతి డివిజన్‌లో బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కలిసి పనిచేయాలని చర్చించారు. ఉద్యమ కాలం నుండి పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు సముచిత గుర్తింపు రావాలని, పార్టీ బలోపేతంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ సిద్ధాంతాలను మరింత బలంగా ప్రజలకు చేరవేయాలని అభిప్రాయపడ్డారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, కార్యకర్తల భాగస్వామ్యం వంటి పలు అంశాలపై సానుకూలంగా చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్‌తో పాటు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు మిద్దెల మల్లారెడ్డి, గణేష్ రెడ్డి, బాబూమోహన్ మల్లేష్, యువ నాయకులు మాజిద్, సంతోష్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.



# పి ఎ సి చైర్మన్ గాంధీ చే శుభం బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బి బ్లాక్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన శుభం బ్యాంకెట్ హాల్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ. యాజమాన్యం గాంధీ నీ శాలువా తో సత్కరించి పూల బోకెను అందించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ శుభం బ్యాంకెట్ హాల్ వినియోగదారుల మన్ననలు పొంది యాజమాన్యం కి మంచి పేరు తో పాటు లాభాలు ఆర్జించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశాల్, సుప్రజ ప్రవీణ్, చాంద్ పాషా, భగవాన్, ఎం.వి రావు కొండాపూర్ కాలని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబు పర్యటన సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు..

## పార్టీ శ్రేణుల తో ఇంచార్జీ బండి రమేష్ సమావేశం..

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

ఈనెల 27న ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన కూకట్పల్లి నియోజకవర్గంలో జరగనుంది. ఈ సందర్భంగా మంత్రి రాకను పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్లపై టీపీసీసీ ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లను ఆదివారం పర్యవేక్షించారు. కైతలాపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఫతేనగర్ పరిధిలోని అమృత్ నగర్ తండాల్లో నివసిస్తున్న 62 మంది నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేటాయించడం జరిగింది. ఈ ఇండ్లకు సంబంధించిన పత్రాలను అధికారికంగా మంత్రి చేతుల మీదుగా ఆరోజు అందజేయడం జరుగుతుంది .దీంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు.ఈ మేరకు రమేష్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు .మంత్రి రాక సందర్భంగా ఆయన్ను ఘనంగా రిసీవ్ చేసుకోవాలని ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద స్టేజి ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రమేష్ పేర్కొన్నారు. దీనికోసం హేమ దుర్గా భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నాయకులు డివిజన్ మరియు బ్లాక్ అధ్యక్షులతో కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు.



# చందానగర్ లో మైన్ డైమండ్ షోను ప్రదర్శించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్.

## ముఖ్య అతిథిగా సింగర్ జాహ్నవి ఎర్రం.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లో ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ చందానగర్ షోరూంలో మైన్ డైమండ్స్ షో ని ప్రారంభించింది.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ.ఈ సంస్థ తమ చందానగర్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు.ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా సింగర్ జాహ్నవి,వినియోగదారులు,శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు,లైట్ వెయిట్ ఆభరణాలు,పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో 24 మే నుండి 31 మే,2026 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా,తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది.ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ల బరువు,నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టీ,ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం మరియు వజ్రాల పై 100 శాతం విలువ.నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన (హెచ్ యు ఐ డి) బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన(ఐ జి ఐ), (జి ఐ ఏ)ధృవీకరించిన వజ్రాభరణాలు,బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ, బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.







# వడ్డెర కార్పొరేషన్ నూతన చైర్మన్ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్






**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )**

**కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారు ఈరోజు అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మంజుల్కర్ ఆధ్వర్యంలో గాజులరామారం లోని చిత్తారమ్మ ఆలయ ప్రాంగణంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గుంజ రేణుక నారాయణ ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక మాజీ శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ సభను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన చైర్మన్ రేణుక నారాయణ గారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ వారు వడ్డెర కులస్తుల అభివృద్ధికి మరియు వారు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వడ్డెరల సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు.అనంతరం మాజీ శాసనసభ్యులను కార్పొరేషన్ చైర్మన్ రేణుక శాలువాతో సత్కరించారు...ఈ కార్యక్రమంలో అఖిలభారత వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ మరియు గోగుల సరిత, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గిరిబాబు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలను తిప్పికోడతాం

## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్స్ రాష్టంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

## సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె చంద్రశేఖర్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్లోడింగ్ హమాలీ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం. షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగాగా హాజరైన జె చంద్రశేఖర్ ఎండి యూసుఫ్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎన్ డి ఏ ప్రభుత్వం కార్మికుల హక్కులను పెట్టుబడిదారుల కాళ్ల దగ్గర పెట్టిందని పెట్టుబడిదారుల ప్రయోజనలు తప్ప కార్మికుల ప్రయోజనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కొడ్స్ గా మార్చిందని అన్నారు.లేబర్ కొడ్స్ ఏప్రిల్ 1 నుండి అమలు చేయాలని కేద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కొడ్స్ కార్మికుల పాలిట ఉరి తాళ్లుగా మారయని కార్మికులపై పని భారం పెంచే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిదని అన్నారు.ఒకపక్క కార్మికులు హక్కుల కోసం పోరాడుతుంటే ప్రభుత్వాలు మాత్రం ఉక్కుపాదంతో అమిచివేస్తున్నాయని బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదమని ఊకదంపుడు ఉపన్యాసాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నదన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబడ్ కొడ్స్ రాష్టంలో ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్టంలో లేబర్ కొడ్స్ అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలు పెంచుతుజీఓ.ప్రకటించిందని, కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదని అన్నారు.కనీస వేతనాలు పెంచడమంటే ఉన్న వేతనాలను తగ్గించడమేనా .కనీస వేతనం లెక్కించాలంటే కార్మికుల కుటుంబ కనీస అవసరాలు పరిగణలోకి తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వం ఎందుకు చేయలేదని వారు ఆరోపించారు.ప్రభుత్వం పెంచిన కనీస వేతనాలు స్వల్పంగా పెరిగీ. తగ్గాయని. ప్రభుత్వం చెపుతున్నట్లు గణనియంగా పెరగలేదని అన్నారు.కార్మిక సంఘాల, కనీస వేతనాల సలహా మండలి సిఫారసులను పరిగణలోకి ఎందుకు తీసుకోలేదని సుప్రీం కోర్ట్ తీర్పులకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చే శా రు. సా మ్రా జ్య వా దా ని కి , మతోన్మాదానికి, నూతన లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా పోరాడాలని ఆసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు. ప్రభుత్వాలు అండగా ఉండాలని సామాజిక భద్రత కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దేవదానం. శ్రీనివాస్ మల్లారెడ్డి. భాషా ఏఐటిసి నాయకులు స్వామి .నర్సింహులు మహేషు .సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం...ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ ఎన్సీఎల్ సువేల సుకేతన్ విల్లాస్ లో లయన్స్ క్లబ్ కొంపల్లి లైఫ్ స్పేసెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న వారికి, తలసేమియా బాధితులకు ఎంతగానో ఉపయోగపడే ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ కొంపల్లి లైఫ్ స్పేసెస్ బృందానికి నా అభినందనలు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన వారికి అభినందిస్తూ ఎమ్మెల్యే గారు ప్రశంసా పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ రావు, ఉప్పల రమేష్, విశ్వనాధ రాజు, నరేందర్ రెడ్డి, మధు, లయన్స్ క్లబ్ కొంపల్లి లైవ్ స్పేసెస్ సభ్యులు చిల్లా రాము, పసుపులేటి కృష్ణమూర్తి, రాజేష్, విక్రమ్, హర హరరావు తదితరులు పాల్గొన్నారు.




# అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు పూర్తి చేయాలి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్లో ప్యాడీ ప్రొక్యూర్మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (మహిళా సంక్షేమ కార్యక్రమాలు) అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పది రోజుల్లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని తెలిపారు.రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్డేషన్ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు.స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయనంతగా ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రంలోని రైతుల నుంచి కొనుగోలు చేయడమే కాక వారికి రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం కావడమే కాక నేల సారవంతత కోల్పోతుందని దీనిపై అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత రైతులకు అవగాహన కలిగించాలన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

వికారాబాద్ జిల్లా ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, వీసీ అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులు వేచి ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు.మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలనిఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలోఎస్ పి స్నేహ మెహర,అదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్, వెంకటాచారి, జడ్ పి సి ఇ ఓ సుధీర్,డి ఆర్ డి ఎ శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ అధికారి సుదర్శన్, మోహన్ కృష్ణ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం








**- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు, మే 24 నీలగిరి వార్త :**

చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాలాల్ మండలం జుంటుపల్లి, బెన్నూర్, యాలాల్, పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు" కేంద్రాలను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూదేశంలో ఎక్కడ చేయని విధంగా కొనుగోలు చేస్తున్నాం అన్నారు. అధికారులు రైతులతో, మిలర్లతో సమన్వయం చేసుకొని కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరంలో రూ.45 వేల కోట్లు వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతులకు అందించడం జరిగిందన్నారు. గన్ని బ్యాగులు (సంచులు) అందుబాటులో ఉన్నాయని, లేని దగ్గర వెంటనే తెప్పిస్తున్నామన్నారు. తడిసిన ధాన్యంను కూడా కొనుగోలు చేస్తాం,గోదాంలను కూడా అలెర్ట్ చేస్తున్నా0 అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 72 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. మా రైతులను చూసి, కేంద్రం లేవి బియ్యాన్ని తీసుకోవాలని అన్నారు.గతంలో చైతన్య నగర్ వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గ్రామ రూపురేఖలు మార్చుతా అన్నారు,ఆ గ్రామానికి ఏమి చేశారు అని ప్రశ్నించారు. రైతుల పక్షాన ఉన్న అధికారులకు ధన్యవాదాలు. మనమందరం కూడా వారి పక్షాన నిలబడదాం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతుల పాల్గొన్నారు..చిలుక వాగు పరిశీలన చేసిన ఎమ్మెల్యే తాండూరులోని చిలుక వాగు బ్రిడ్జి ని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రిశీలన చేశారు.

# రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ మహా సభ విజయవంతం









**మహిళా రిజర్వేషన్ అమలు, పెరిగిన ఇంధన ధరలపై పోరాటానికి మహిళా కాంగ్రెస్ సిద్ధం**

**సభలో తీర్మానం - రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతిభీశీభరత్**

**- 24వ తేదీ రంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి మహిళా మహా**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ముఖ్య అతిథి లుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారు మరియు రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు టి యు ఎఫ్ ఐ డి సి ఛైర్మన్ చల్లా నరసింహ రెడ్డి ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ , లిచేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్ , శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఏంఎల్ఏ శ్రీ జగదీశ్వర్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.. టీ పి సి సి ప్రెసిడెంట్ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు జన్మ దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించి మిఠాయిలు పంచుకున్న మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు...మహిళా మహా సభలో చర్చించి తీర్మానించవలసిన ముఖ్య అంశాలు:1. మహిళా రిజర్వేషన్ అమలు: ప్రస్తుతం ఉన్న 542 లోక్సభ స్థానాల్లో 33 శాతం మహిళలకు యథావిధిగా కేటాయించి, మహిళా రిజర్వేషన్ను తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మహిళలకు రాజకీయ భాగస్వామ్యం కల్పిస్తామన్న హామీని కేంద్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.2. లి ఎస్ ఐ ఆర్ పేరిట ఓటర్ల తొలగింపు కుట్రపై హెచ్చరిక:లి ఇతర రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్ పేరిట తమకు అనుకూలంగా ఓటర్లను తొలగించే కుట్రను తెలంగాణలో కూడా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తే మహిళా కాంగ్రెస్ తరఫున ప్రజలను చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం.3. పెరిగిన ఇంధన ధరలపై పోరాటం: దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి ప్రజల జీవించే హక్కును కబళిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనను తొలగించే దిశగా వారికి అండగా నిలబడతామని హామీ ఇస్తున్నాం.4. మోడీ ప్రభుత్వ వైఫల్యంపై విమర్శ: దేశాన్ని నడపలేని మోడీ ప్రభుత్వం పొదుపు పేరిట ప్రజలను తీవ్ర దారిద్ర్యంలోకి నెట్టి చేతులు దులుపుకుంటోంది. ఇలాంటి చేతకాని ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టే ఉద్యమాన్ని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ మరింత క్రియాశీలకంగా ముందుకు నడిపిస్తుందని స్పష్టం చేస్తున్నాం.5. స్వదేశీ ముద్దుపై మోడీ ద్వంద్వ వైఖరి: “విదేశీ వస్తువులు వద్దు, స్వదేశీ ముద్దు” అని నినదించే మోడీ తన రోజువారీ జీవితంలో వాడే కళ్ళద్దాలు, పెన్ను, బట్టలు, కార్లు, చివరికి తిండి వరకు విదేశీ వస్తువులేనని ప్రజలు గమనిస్తున్నారని ఆరోపించారు.రాబోయే కాలంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకత్వం ఆధ్వర్యంలో, రాష్ట్ర కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుంది.

ఇప్పటి వరకు తనను వెన్నుతట్టి నడిపించిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వానికి, రాష్ట్ర పార్టీ నాయకులకు, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు , ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జ్యోతి భీమ్ భరత్ పేర్కొన్నారు. జ్యోతి భీమ్ భరత్ రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

# వడదెబ్బ కు వ్యక్తి మృతి

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..





ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం వడదెబ్బకు మండలం లోని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన బీమాల వెంకటేశ్వర్లు (43) అనే వ్యక్తి గ్రామాలలో పాత ఇనుము, ప్లాస్టిక్ వేరుకుని జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే ఆదివారం నేలకొండపల్లి మండల కేంద్రంలో బోదులబండ-నేలకొండపల్లి గ్రామాల మధ్య ప్లాస్టిక్, ఇనుము ముక్కలు వేరుకునేందుకు వెళ్లాడు. ఎండ తీవ్రత వలన మార్కెట్ సమీపంలో వడదెబ్బకు గురై రోడ్డు పై పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో పోస్టుమార్టమ్ నిర్వహించారు..

# పంట వ్యర్థాలు తగలబెడితే చర్యలు తీసుకుంటాం.

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం , మే 24:

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రైతులు పంట వ్యర్థాలను తగలబెడితే కఠిన చర్యలు తీసుకుంటామని నేలకొండపల్లి తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య లు ఆదివారం సంయుక్త ప్రకటన ను విడుదల చేశారు. రైతులు పంట పోలాలలో ఉన్న వ్యర్థాలను తగలబెట్టటం వలన పక్కన ఉన్న పంటలు పూర్తిగా దగ్ధమైతున్నాయని పేర్కొన్నారు. రైతులు, వ్యర్థాలను కాల్చకుండా వారికి ముందస్తుగా అవగాహన కల్పించాలని ఆయా శాఖల అధికారుల కు సూచించారు. ఇళ్ల పక్కనే ఉన్న వరి గడ్డి, పూరిగుడిసెలు, మామిడి తోటలు కాలిపోతున్నాయని తెలిపారు. ఎండ తీవ్రత వలన రైతులు వ్యర్థాలను కాల్చవద్దని సూచించారు. తగలబెట్టిన ' పక్షంలో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఈవో లు, జీపీవో లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవిన్యూ సహాయకులు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రైతులు పరిస్థితి ని అర్థం చేసుకుని సహకరించాలని వారు కోరారు.



# పార్టీ బలోపేతం కు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

నీలగిరి వార్త నేలకొండపల్లి, మే 24...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడాలి గోవిందరావు పేర్కొన్నారు. నూతన మండల అధ్యక్షుడుగా నియమించిన సందర్భంగా మండలం లోని రాజేశ్వరపురం లో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ్తారు...పార్టీని గ్రామ స్థాయి లో విస్తరించేందుకు ప్రతీ ఒక్కరూ పని చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తారన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో మండలం లో గుడిసె లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే గ్రామ, బూత్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య, బుర్ర లింగరాజు, బీ.సతీష్, ఇస్లావత్ చందు, డి.వెంకన్న, ఎన్.కోటేశ్వరరావు, తుపాకుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు వేం నరేందర్ రెడ్డి.





## వేం నరేందర్ రెడ్డి సన్మానోత్సవ వేడుకల్లో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి సన్మానోత్సవ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్‌కు విచ్చేసిన వేం నరేందర్ రెడ్డి కి ఎంపీ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వెంటనే బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను నిరసిస్తూ పార్లమెంట్ మెట్లపై జరిగిన ఆందోళనలో వేం నరేందర్ రెడ్డి తమతో కలిసి పాల్గొనడం శుభసూచికమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వేం నరేందర్ రెడ్డి గారు రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహనతో పాటు పార్లమెంటరీ వ్యవహారాల్లో అనుభవం కలిగిన నాయకుడిగా ఆయన సేవలు దేశ స్థాయిలో తెలంగాణ స్వరాన్ని మరింత బలంగా వినిపిస్తాయని పేర్కొన్నారు.దేశ ప్రజలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులను బీజేపీ ప్రభుత్వం విస్మరిస్తోందని ఎంపీ విమర్శించారు. "కాక్రోచ్ జనతా పార్టీ" అనే పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండగానే ప్రశ్నించే యువత అకౌంట్లను బ్లాక్ చేయించడం బీజేపీ అసహన రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. దేశంలో జరుగుతున్న అన్యాయాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్భయంగా ప్రశ్నిస్తున్నారని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకెట్‌లా ముందుకు దూసుకెళ్తుంటే, ఆ రాకెట్‌కు నిప్పురవ్వలా వేం నరేందర్ రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు. చిరునవ్వుతో, సహనంతో, అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయకుడు వేం నరేందర్ రెడ్డి ని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావడంలో వేం నరేందర్ రెడ్డి గారి కృషి ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండాసురేఖ, ధనసరి అనసూయ సీతక్క, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, జాటోత్ రామ్ చందర్ నాయక్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓరుగల్లు నగరంలో కొండా దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా.

# టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు.





## భారీ కేక్ కట్ చేసి పేద ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ, మహా అన్న ప్రసాద వితరణ చేసిన. రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వరంగల్ చౌరస్తాలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి కడు బీదలకు 800 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి 2000 మందికి మహా అన్నదానం ప్రారంభించిన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండ సురేఖ విచ్చేసి మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విద్యార్థి నాయకునిగా నిజామాబాద్ జిల్లా చీ ా ఖ × అధ్యక్షులుగా రాష్ట్ర చీ ా ఖ × అధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా పనిచేసి ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర టి పి సి సి అధ్యక్షులుగా ఎమ్మెల్సీగా కొనసాగుతున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అంచెలంచెలుగా ఎదిగి సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా వివిధ పదవులు అలంకరించి నిరంతరం తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడిన గొప్ప నాయకుడని అన్నారు మరెన్నో పదవులు అలంకరించాలని కొండ సురేఖ అన్నారు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, మబ్బు ప్రవీణ్, కురిమిళ్ళ సంపత్, కత్తెరసాల వేణుగోపాల్, జారతి రమేష్, జారతి శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో.

# ఘనంగా తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు.

## నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు వేము నరేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన.


### వరంగల్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి బసవరాజ్ సారయ్య బృందం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త





తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ 61 సంవత్సర జన్మదిన కార్యక్రమం సందర్భంగా కేక్ కట్ చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనంతరం నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు తొలిసారిగా వరంగల్ విచ్చేస్తున్న సందర్భంగా మడికొండలోని ఘన స్వాగతం పలికిన అగ్రనేతలు మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, నల్గొండ రమేష్, గుండేటి నరేందర్, కరాటే ప్రభాకర్, బసవరాజ్ శ్రీమాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్, దూప సంపత్, జన్ను రవి, గోరంటల రాజు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కిట్స్'' కాలేజీ రూటే సపరేటు

## మండే ఎండల్లో విద్యార్థులపై "పరీక్షల భారం"..!

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ జిల్లా హాసన్‌పర్తి వెళ్లే మార్గంలో ఎర్రగట్టు గుట్ట సమీపంలో ఉన్న కళాశాలలో యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఎండాకాలం హాలీడేస్ సమయంలో కూడా వీదీూ విద్యార్థులకు ఉదయం 8 గంటల నుంచే క్లాసులు నిర్వహించడం ఒకవైపు ఉంటే... ఇప్పుడు పరీక్షల పేరిట మధ్యాహ్నం 1:40 వరకు కళాశాలలో ఉండాలని ఆదేశించడం మరింత విమర్శలకు దారి తీస్తోంది.భగభగ మండే ఎండలు 46 డిగ్రీల వరకు నమోదవుతున్న ఉష్ణోగ్రతలు రోడ్లపై నిప్పులు చెరిగే పరిస్థితి ఇలాంటి సమయంలో మధ్యాహ్నం 2 గంటల సమయంలో విద్యార్థులు ఎలా ఇంటికి చేరుకోవాలి..?బస్సుల కోసం, ఆటోల కోసం ఎండలో నిలబడే విద్యార్థుల పరిస్థితి ఏమిటి..?విద్యార్థుల ఆరోగ్యంపై బాధ్యత ఎవరిది..? అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.చదువు పేరుతో శిక్షలా.?వేసవి సెలవులు ఇతర విద్యాసంస్థలు ప్రకటిస్తుంటే.. ఖ×ూ కాలేజీలో మాత్రం "రూల్స్ వేరు" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షలు నిర్వహించాలంటే విద్యార్థుల భద్రత, ఆరోగ్యం కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల విజ్ఞప్తిమండే ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకోవాలి.కొన్ని





రోజులపాటు సెలవులు ప్రకటించాలి.ఆన్‌లైన్ క్లాసులు లేదా ఉదయం సమయాల్లోనే పరీక్షలు నిర్వహించాలి.విద్యార్థుల ఆరోగ్యంతో ప్రయోగాలు చేయొద్దు.కిట్స్ కాలేజీ రూటే సపరేటు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల ఆరోగ్యంపై హెచ్చరికలు వస్తున్న వేళ... ఖ×ూ కళాశాల మాత్రం ఎండలను కూడా లెక్కచేయకుండా క్లాసులు, పరీక్షలు కొనసాగించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.చదువు ముఖ్యం... కానీ విద్యార్థుల ప్రాణాల కంటే కాదు" అని తల్లిదండ్రులు స్పష్టం చేస్తున్నారు.

# పేదల సంక్షేమమే పీఎస్ఆర్ ట్రస్టు లక్ష్యం.

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పేదల సంక్షేమమే పీఎస్ఆర్ ట్రస్టు లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని రాయగూడెం లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్టు నుంచి రూ. 10 వేల చొప్పున ఆదివారం అందించారు. మృతుల కుటుంబాలను సందర్శించి...కుటుంబ సభ్యులను ఓదార్చి... ట్రస్టు ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మండలంలో 350 మందికి కుటుంబానికి రూ.10 వేల చొప్పున అందించినట్లు తెలిపారు. పేదల కు అండగా మంత్రి శ్రీనివాసరెడ్డి నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడాలి గోవిందరావు, –సర్పంచ్ బోయిన వేణు. ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్కుమార్, నంబూరి రామారావు, బోయిన నరసింహారావు. బైరు లక్ష్మినారాయణ, బీ. కృష్ణ, ఉటుకూరి రమేష్, కోసూరి రాజాబాబు, కె.పానకాలు తదితరులు పాల్గొన్నారు.



# పరిశుద్ధాత్మ దిగివచ్చిన దినమే పెంతెకొస్తు పండుగ

### ధర్మశాస్త్రం ఆమోదించబడిన దినం

### అసెంబ్లీ ఆఫ్ యావె మినిస్ట్రీ పాస్టర్ పాలడుగు రత్నపాల్

ఖమ్మం, నీలగిరి వార్త మే 24 :

పరిశుద్ధాత్మ దిగివచ్చిన దినమే పెంతెకొస్తు పండుగ అని, పెంతెకొస్తు పండుగ దినమున ధర్మశాస్త్రం ఆమోదించబడిందని ఈ పండుగను పరిశుద్ధ గ్రంధం బైబిల్ నందు ప్రవక్తలు, యాషువ మెస్సీయ, అపోస్తులలు పాటించారని, విశ్వాసమున్న ప్రతిఒక్కరూ ఈ పండుగను ఆచరించాలని, ఇది 'ఆజ్ఞ' అని అసెంబ్లీ ఆఫ్ యావె మినిస్ట్రీ పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. ఖమ్మం నగరంలోని రమణగుట్ట యావె సమాజ ప్రార్థన మందిరంలో ఆదివారం పెంతెకొస్తు పండుగ(వారముల పండుగ)ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ పాలడుగు రత్నపాల్ బైబిల్ గ్రంధాన్ని బోదిస్తూ.. పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ ను ప్రామాణికంగా తీసుకొని విశ్రాంతిదినమును(సబ్బాత్), నెలపొడుపు దినము, పండుగలు ఎలోహిం (దేవుని) కట్టడులని, బైబిల్ ను నమ్మి విశ్వసించేవారందరూ తప్పకుండా ఆచరించాలని బోధించారు. బైబిల్ పండుగలలో పెంతెకొస్తు (ప్రథమ ఫలాల) పండుగ ప్రత్యేకమైనదన్నారు. ఈ పండుగ దినమున పరిశుద్ధాత్మ దిగివచ్చినదని, అలాగే ధర్మశాస్త్రము ఆమోదించబడిందని లేఖనాలు తెలియజేస్తున్నాయన్నారు. లేఖనాలైన లేవియాకాండం 23 : 11, 16, ద్వితియోపదేశకాండము 16 : 16, అపోస్తుల కార్యములు 2 : 1 లలో స్పష్టం చేస్తున్నాయన్నారు. తెలుగు భాషతో పాటు, ఇంగ్లీషు, హిబ్రూ, గ్రీకు తదితర బాషలలో బైబిల్ గ్రంధాన్ని ప్రామాణికంగా తీసుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో నిష్ఠగా పఠనం చేస్తేనే దినాలు, విశ్రాంతిదినము(సబ్బాత్), పండుగలు, ధర్మశాస్త్రమును ఎలోహిం(దేవుడు) శాస్త్రీయంగా వాస్తవాన్ని బయలుపర్చుతాడని బోధించారు. ఈ



పండుగ సందర్భంగా వాయిద్యాలతో యావె, యాషువ మెస్సీయ గీతాలను విశ్వాసులు, యువకులు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో పాడి ఆనందింపజేశారు. అనంతరం పరమతండ్రి యావె అంటూ యాషువ మెస్సీయ పేరున ప్రార్థనలు జరిపారు. ఈ పండుగ పరిశుద్ధ బైబిల్ గ్రంథం అంతటిలో పాత నిబంధనలో 49 సార్లు, క్రొత్త నిబంధనలో 3 సార్లు మొత్తంగా 52 సార్లు వ్రాయబడిందన్నారు. ఈ కార్యక్రమంలో సువార్త సహకారులు మోదుగు మోషే, అంబోజి జీవరత్నం, వడ్లమూడి ప్రశాంత్, బి. పౌలు (రూపాల్), పాలడుగు జీవన్, సామేలు, కొరకొప్పుల డేవిడ్, గడ్డం ఏబేలు, మోదుగు దానియేలు, రోహిత్, ఐజెక్, రామ్ స్నేహిత్, ప్రిన్స్, పాలడుగు అనిత, పావని, స్వరూప, కళమ్మ, రూతు, సునీత, సుధ, ఎస్తేరు తదితరులు పాల్గొన్నారు.

# 40వ డివిజన్లో ఎండ తీవ్రత తట్టుకోలేక దినసరి కూలి బేతి అశోక్ మృతి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

40 వ డివిజన్లోని కరీమాబాద్ కాముని పెంట ప్రాంతానికి చెందిన నిరు పేద కుటుంబమునకు చెందినభేతి అశోక్ (55) ఎండలో కూలి పని చేసుకుంటూ ఎండ దెబ్బ తగిలి అనారోగ్యానికి గురై మృతి చెందినాడు ఇతనికి భార్య కూతురు ఉన్నారు భేతి అశోక్ మృతి పట్ల మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు



# ఖాదర్ బాబాకు టీడబ్ల్యూజేఎఫ్ సన్మానం

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతల స్వీకారం

### పఠనాసక్తి పెంపొందించేలా లైబ్రరీలను తీర్చిదిద్దాలని సూచన

ఖమ్మం, నీలగిరి వార్త మే 24 :

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన ఎండీ ఖాదర్ బాబాను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ – హెచ్ 2843) ఖమ్మం జిల్లా కమిటీ సన్మానించింది. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చైర్మన్ చాంబర్ లో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, జర్నలిస్టు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు నలుబోల మధులత, అర్షద్, యూనియన్ నాయకులు కొరకొప్పుల రాంబాబు, తదితరులు చైర్మన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ జ్ఞాపిక, డైరీని అందజేసి శాలువ కప్పి సన్మానించారు. పఠనాసక్తిని పెంపొందించేలా జిల్లాలోని గ్రంథాలయాలను తీర్చిదిద్దాలని సూచించారు. పత్రికలన్నీ గ్రంథాలయాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రంథాలయాల్లో వసతులు మెరుగుపర్చాలని, డిజిటల్ లైబ్రరీలుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.




# ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు వైద్య ఆరోగ్యశాఖ సమస్యల పై ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో వినతి పత్రం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వేం నరేందర్ రెడ్డి , ఎంపీ ముఖ్యమంత్రి చీఫ్ అడ్వైజర్. ని రాజ్య సభ మెంబెర్ (యం పి) అయిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో హన్మకొండ యం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి , వరదన్నపేట యం.ఎల్.ఏ (రిటైర్డ్ ఐపీఎస్) కె.ఆర్. నాగరాజు , డోర్నకల్ యం.ఎల్.ఏ ప్రభుత్వ చీఫ్ విప్ డా. రాంచంద్రు నాయక్ , అలాగే మాజీ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా. పిల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్షనర్లు వైద్య ఆరోగ్య శాఖ (×చీఖజ 3194) ఉద్యోగుల సమస్యలపై సుమారు 20 నిమిషాల పాటు సానుకూలంగా చర్చలు జరిగాయి.×చీఖజ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం సమర్పించి, వాటిని తక్షణమే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ఉద్యోగుల అన్ని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ×చీఖజ రాష్ట్ర నాయకత్వానికి ముఖ్యమంత్రి ని నేరుగా కలిసే అవకాశం కల్పిస్తామని తెలిపారు.ప్రధాన అంశాలు:ా=జ 51% ఫిట్‌మెంట్‌తో వెంటనే అమలు చేయాలి.పెండింగ్ డీఏలు విడుదల చేయాలి.పెండింగ్ బిల్లులు తక్షణమే క్లియర్ చేయాలి.జూూ రద్దు చేసి నాూ అమలు చేయాలి.గుర్తింపు సంఘాల ఆఫీస్ బేరర్లకు ట్రాన్స్ఫర్లలో ప్రాధాన్యత ఇవ్వాలి.ఫార్మర్ 104 ఫార్మసీ ఆఫీసర్స్ పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి.సెపరేట్ ఫార్మసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి.ఖాళీ పోస్టుల భర్తీతో పాటు కొత్త పోస్టుల మంజూరు చేయాలి.క్లినికల్ ఫార్మసీ విభాగాల ఏర్పాటు



చేయాలి.కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలి.ఈ అన్ని అంశాలను గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేయబడింది.వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# మానవత స్వచ్ఛంద సేవసంస్థ ఆర్థిక సాయం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయ్యి తలనొప్పి, వాంతులు, మోకాలి నొప్పులతో బాధపడుతూ మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న కుకునూరు గ్రామ వాసి చింతాడ అన్నపూర్ణకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనది.లి ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు




# ఘనంగా టీ. ఆర్. ఎస్ జెండా పండుగ.

నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 24:

హంగీర్గా (ఖ) గ్రామంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఎగరేసిన నారాయణఖేడ్ నియోజకవర్గ ఇంచార్జ్ బాపు మల్ శెట్టి నారాయణఖేడ్ అబ్జర్వర్ శివశంకర్ పాటిల్ . సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండలం మండలం హంగీర్గా (ఖ) గ్రామంలో తెలంగాణ రక్షణ సేన ు=ూ పార్టీ వ్యవస్థాపకులు పార్టీ అధ్యక్షులు గౌరవ శ్రీమతి 20 నుండి జూన్ 2 తేదీ వరకు ప్రతిరోజు జెండా పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున జండా కార్యక్రమం చేయడం జరిగింది తిరిగి వైద్యం శ్రీగ విద్య కవితమ్మ ఆదేశం మేరకు మే 20 నుండి జూన్ 20 తేదీ వరకు ప్రతి గ్రామంలో జెండా పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున జెండా కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బాపు మల్ శెట్టి మరియు శివశంకర్ పాటిల్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక కవితమ్మ ముఖ్యమంత్రి అయినంక ఉచిత వైద్యం ఉచిత విద్య .రైతులకు ఉచిత మని కోరారు కరెంట్ .తెలంగాణ ఉద్యమకారులకు ఆదుకుంటామని కోరారు ఈ కార్యక్రమంలో మాణిక్యం . సంధాని భాస్కర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి శ్రీశైలం దిరాజ్ ప్రశాంత్ కిషన్ సింగ్ బాపు వైద్యనాథ్ బాశెట్టి సోమనాథ్ రామన్న బండెప్ప రామన్న విట్టల్ శంకర్ చెన్నప్ప శివకుమార్. మొతిరం హరి సింగ్ రమేష్ పండరి గాలెప్ప గణపతి తుకారం అడెప్పా సుభాష్ గురప్ప దావీదు రమేష్ సుక్కప్ప. సాయిలు . స్వామి దాస్ . రాజు. నర్సింలు. ఏసప్ప భారీగా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



# కోటగిరి గ్రామంలోవిఠలేశ్వర మందిరంలో అఖండ హరినామ సప్తసంతర్భంగా ప్రత్యేక పూజలు.

**కోటగిరి, మే 24, నీలగిరి వార్త.**

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో ఆలయంలో జ్యేష్ట అధికమాస సందర్భంగా నెలరోజుల పాటు అఖండ హరినామ సప్త నిర్వహణలో కార్యక్రమం లో ఆదివారం రోజు వడ్ల కళావతి రాములు, వడ్ల మీనా రాజు, సునీత భీమ్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా పూజల నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వడ్ల రాముడు మాట్లాడుతూ శ్రీ పెట్టలేశ్వర్ ఆలయంలో మోహన్ సెట్ దాత రూపంలో టేకు కర్రలు ఇవ్వడం వల్ల గర్భగుడిలో విఠలేశ్వర పాండురంగని కూర్చోబెట్టడానికి మంచి డిజైన్ తో తయారు చేసి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సప్త సందర్భంగా రోజుకో కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం మహారాజుకి భజనలు కీర్తనలు నిర్వహిస్తున్నామని ఆలయ నిర్వాహకులు తెలిపారు 15 జూన్ రోజున సమప్తి సందర్భంగా గ్రామంలో పల్లకి ఒరేయింపు నిర్వహిస్తామని ఈ కార్యక్రమం అనిరుద్ మహారాజ్ చే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కట్టు మోహన్ సెట్, నాగేష్ కట్టు, సంతోష్, కమ్మరి గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# రిటైర్మెంట్ ఉద్యోగ ఉపాధ్యాయులకు 6000 కోట్లు ప్రభుత్వం ఎప్పుడు విడుదల చేస్తుంది


**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ జనరల్ జనపాల వెంకటయ్య

తెలంగాణ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బకాయిలు 6000 కోట్లు వంద రోజుల్లో ఇస్తా అన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈనెల 2000 కోట్లు ఇవ్వాల్సి ఉంది .ఇవి కూడా 2024 మార్చి నుంచి సీరియల్ నెంబర్ ప్రకారం ప్రతి ఒక్కరికి ఏక మొత్తంలో చెల్లించాలి. ఇప్పటివరకు ప్రభుత్వం ఏం చేస్తుందంటే ఒకసారి ఒకరికి గ్రాడ్యుటి ఒకరికి కంటేషన్ మరొకరికి జిపిఎఫ్ ఇలాగా 2025 వరకు ఒక్కొక్కరికి ఒక పద్దు చొప్పున ఇవ్వడం సరైన విధానం కాదు. సీరియల్ నెంబర్ ప్రకారం 2024 మార్చి నుంచి ప్రతి ఒక్కరికి ఇచ్చినవారికి ఏక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది .ఇట్లా కాకుండా ఒకరికి ఒక్క పద్దు ఇంకొకరికి ఇంకోపద్దు ఇవ్వడం వల్ల రిటైర్మెంట్ ఉద్యోగులు వారి యొక్క అప్పులు తీర్చుకోలేక రోగాలకు ఖర్చు పెట్టుకోలేక నానా అవస్థలు పడుతూ ఆవేదనతో లేని రోగాలు తెచ్చుకుంటూ చనిపోయిన వాళ్లు ఎందరో ఉన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఎవరికి డబ్బులు ఇచ్చినా అన్ని పద్దులు ఏక మొత్తంలో చెల్లించాలి . లేనిపక్షంలో రిటైర్మెంట్ ఉద్యోగుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. దాదాపు రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు ఏక మొత్తంలో డబ్బులు ఇవ్వకపోవడం జరుగుతుంది .ఏదో కొంతమందికి తప్ప ఏక మొత్తంలో బకాయిలు వస్తలేవు.కాబట్టి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొని ఇచ్చిన వాళ్లందరికీ ఇవ్వవలసిన వాళ్లందరికీ అన్ని పద్దులు ఒకేసారి ఇచ్చి వాళ్ళ కుటుంబాలను ఆదుకోవాలి. ఏక మొత్తంలో ఇచ్చిన వారి అప్పులు తీర్చుకోవడానికి మరియు రోగాలకు ఖర్చు పెట్టుకోవడానికి ప్రభుత్వం సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది .కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ఈ విషయంలో చొరవ తీసుకొని సీరియల్ నెంబర్ ప్రకారం బకాయిలు అందరికీ విడుదలవారీగా మూడు నెలల లోపు ఏక మొత్తంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌లిరాష్ట్ర లిఅడిషనల్ సెక్రటరీ లిజనరల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇట్లా చెల్లించకుండా ఒక్కొక్క పద్దు ఇస్తుంది. ఇది సరైన పద్ధతి కాదు ప్రతి రిటైర్డ్ ఉద్యోగికి వారికి రావలసిన బకాయిలు అన్ని 2024 మార్చి నుంచి సీరియల్ నెంబర్



# వేములవాడలో ఘనంగా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు







**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఎదురుగట్ల వెంకటేశ్వరస్వామి ఆలయం ముందు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ముందుగా ఆలయంలో మహేష్ కుమార్ గౌడ్ పేరు మీద ప్రత్యేక అర్చనలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు సోయినేని కరుణాకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సర్కార్ అహర్నిశలు కృషి చేస్తోందని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. త్వరలోనే అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు కూడా మంజూరు కాబోతున్నాయని, ఈ విషయాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా తెలిపారని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ రొశేడి రాజు, జిల్లా సెక్రెటరీ వకులాభరణం శ్రీనివాస్, సర్పంచ్‌లు అడ్డిక శ్రీనివాస్ రెడ్డి, నేదురి నరసయ్య, శంకర్, చింతపంటి మల్లేశం, వెంకటేష్, యూత్ ప్రెసిడెంట్ రోమాల ప్రవీణ్, ఆత్మ కమిటీ సభ్యులు బండ శ్రీనివాస్, జాగిరి సురేష్, నేదూరి రమేష్, కొంరయ్య, శంకరయ్య, మల్లేశం, భూమిరెడ్డి, నాగేందర్, రాజు, జగదీశ్ లతో పాటు రూరల్ మండలం పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర ఆలయ గోశాలకు 150 వరిగడ్డి కట్టల విరాళం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాలకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గులుకోట గ్రామానికి చెందిన అరిగెల రవి గౌడ్, పోగుల చంద్రయ్య, అరిగెల శ్రీనివాస్‌లు 150 వరిగడ్డి కట్టలను అందజేశారు. ఈ కార్యక్రమం జింక శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ గోశాల నిర్వాహకులు దాతలకు ప్రత్యేక అభివందనలు తెలియజేసి, గోశాల అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జింక శ్రీధర్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గులుకోట గ్రామానికి చెందిన అరిగెల రవి గౌడ్, పోగుల చంద్రయ్య, అరిగెల శ్రీనివాస్‌లు రాజరాజేశ్వర దేవాలయ గోశాలకు 150 వరిగడ్డి కట్టలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. వరి పంట ద్వారా వచ్చే గడ్డిని వృథా చేయకుండా గోశాలలకు అందించడం మంచి నిర్ణయమని, ఇతర రైతులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని సూచించారు.



# తెలంగాణ బీజేపీలో లీడర్‌షిప్ మార్పులు

**నీలగిరి వార్త నిజాంబాద్ జిల్లా న్యూస్ మే24**

ఎంపీ అరవింద్: అధ్యక్ష పదవి అడిగా.. దానికి బండి సంజయ్ పేరు చెప్పిన.. ఎం9 క్రాస్‌ఫైర్‌లో అరవింద్ తెలంగాణ బీజేపీలో లీడర్‌షిప్ మార్పులు, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే సస్పెన్స్‌పై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎం9 క్రాస్ ఫైర్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బీజేపీకి స్థాకోసం తనకు నా ఎ్యమంత్రుల పద్ధతిని పూర్తిగా వ్యతిరేకిస్తానని అరవింద్ స్పష్టం చేశారు. “బాగా పరిపాలన చేయగల సత్తా ఉన్నవారే ముఖ్యమంత్రి కావాలి, కులం అనేది ఎప్పుడైనా రెండో స్థానంలోనే ఉంటుంది” అని కుండబద్దలు కొట్టారు. తెలంగాణలో బీజేపీకి రెండు వంతుల మెజారిటీతో విజయం సాధించడం చాలా సులభమని అరవింద్ ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలు, ఒరిస్సా వంటి అసలు బీజేపీకి ఛాన్సే లేదనుకున్న రాష్ట్రాల్లోనే జెండా పాతామని.. అలాంటిది తెలంగాణను కైవసం చేసుకోవడం తమకు పెద్ద కష్టం కాదన్నారు.

# జీనియస్ ర్యాంకింగ్ చదరంగం పోటీలకు విశేష స్పందన.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ శ్రీ చైతన్య యూత్ క్లబ్ భగత్ నగర్ లో ఆదివారం నిర్వహించిన జీనియస్ ర్యాంకింగ్ చెస్ పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచినుంచి 125 మంది చదరంగం క్రీడాకారులు తమ మేధాశక్తిని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూరు(రూరల్) సిఐ ఆర్ కృష్ణ జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య పాల్గొని మొదటి ఎత్తు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ మాట్లాడుతూ పిల్లలకు చదరంగంతో మేధాశక్తితో పాటు ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ పిల్లల ప్రతిభను వెలికి తీయడానికే ర్యాంకింగ్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నామని ఈ టోర్నమెంట్ లక్ష్మీనారాయణ సోలార్ ఎంటర్ప్రైజర్ వారి సహకారంతో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్, లక్ష్మీనారాయణ సోలార్ ఎంటర్ప్రైజెస్ మేనేజర్ శ్రీనివాస్ ఎండి కుమారస్వామి ,, చైతన్య యూత్ క్లబ్ సభ్యులు పండుగ నాగరాజు,కరీంనగర్ జిల్లా డెమొక్రటిక్ డెవలప్మెంట్ కార్యదర్శులు కంకటి సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, రాకేష్, చీఫ్ ఆర్బిటర్ తరుణ్, అరుణ్, ఆర్బిటర్లు అభిరామ్, నితిన్, రేవిక్, స్వాతి, ప్రభుదేవా, వరుణ్, విశాల్ , అజయ్ క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థోస్కోపీ వైద్య సదస్సు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**

ఆధునిక యుగంలో. వైద్యరంగంలో. అత్యంత సంక్లిష్టమైన. అత్యాధునిక సాంకేతికతతో. నిర్వహించే. ఆర్థోపెడిక్ ఆర్థోస్కోపిక్ కీ హోల్ సర్జరీ. ప్రదర్శనకు. కరీంనగర్ పట్టణం వేదికగా మారింది. వివరాల్లోకి వెళితే.ఇండియన్ ఆర్థోస్కోపిక్ సొసైటీ జెయింట్ ప్రెజర్వేషన్ ప్రోగ్రాంలో భాగంగా.తెలంగాణ ఆర్థోస్కోపిక్ సొసైటీ, తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ మరియు కరీంనగర్ ఆర్థోపెడిక్ సర్జన్ అసోసియేషన్ సంయుక్త అధ్వర్యంలో పట్టణ కేంద్రంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్య సంస్థ అయిన రేనే హాస్పిటల్ సదస్సులో నిర్వహించే శస్త్ర చికిత్సలకు వేదికైంది. ఇట్టి శస్త్ర చికిత్సలు నిర్వహించడంలో భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన. ఆర్థోపెడిక్ ఆర్థోస్కోపిక్ శస్త్ర చికిత్స నిపుణుపుణులు పాలుపంచుకోగా. ఇట్టి శస్త్ర చికిత్సలను లైవ్ టెలికాస్ట్ ద్వారా హోటల్ త్రిధ కరీంనగర్ లో నిర్వహించిన సీ ఎం ఇ ప్రోగ్రాం ద్వారా ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల్లోని సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్స్. ఆర్థోపెడిక్ సర్జన్స్ ఆర్థోపెడిక్ పీజీ వైద్య విద్యార్థులు సుమారు 300 మంది దాకా పాల్గొనడం జరిగింది.

సదస్సులో ప్రదర్శనకు ఎంపిక చేయబడ్డ ప్రత్యక్ష శస్త్ర చికిత్సలు డాక్టర్ సాయి వీర్ల, డాక్టర్ నితిన్ కుమార్ బెజ్జంకి, డాక్టర్ పూర్ణచంద్ర తేజస్వి, డాక్టర్ రమాకాంత్ రాజగోపాల్ కృష్ణన్, డాక్టర్ సుఖేష్ రావు నిర్వహించడం జరిగింది. సదస్సులో ప్రదర్శనకు ఎంపిక చేయబడ్డ ప్రత్యక్ష శాస్త్ర చికిత్సలు డాక్టర్ సాయి వీర్ల, డాక్టర్ నితిన్ కుమార్ బెజ్జంకి, డాక్టర్ పూర్ణచంద్ర తేజస్వి, డాక్టర్ రమాకాంత్ రాజగోపాల్ కృష్ణన్, డాక్టర్ సుఖేష్ రావు నిర్వహించడం జరిగింది. కార్యక్రమం యొక్క ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ బంగారు స్వామి మాట్లాడుతూ.. తాము వైద్య విద్య అభ్యసించే రోజుల్లో ఇలాంటి సమావేశాలు కేవలం డిల్లీ, ముంబై బెంగళూరు లాంటి ప్రముఖ పట్టణాల్లో మాత్రమే జరిగేవి అని కానీ నేటి వైద్య విద్యార్థులకు కరీంనగర్ లాంటి జిల్లా కేంద్రాల్లో కూడా ఇలాంటి అంతర్జాతీయ స్థాయి వైద్య సదస్సులు జరగడం ద్వారా మంచి జ్ఞనాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి కి, సెక్రటరీ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి కి తెలంగాణ ఆర్ట్రోస్కోపిక్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జై ప్రసాద్ పెద్ది గారికి, ఇండియన్ ఆర్ట్రోస్కోపిక్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ శ్రీధర్ గంగవరపు కి. ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి కార్యక్రమాలకు వారి నుంచి అందుతున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసినారు. డా. మునీష్, డా.కృష్ణా రెడ్డి మరియు ఆపరేషన్ థియేటర్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

